విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 28 సెప్టెంబరు, 2025 4 పేజీలు

ఆర్‌డిఎస్ స్కీంలో జరిగే లోపాలను సరి చేయండి

- అసెంబ్లీ లో మాట్లాడిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: ఆర్ డిఎస్ స్కీం లో జరిగే లోపాలను సరి చేయాలని, గ్రామాల్లో అనైక్యత రాకుండా చర్యలు తీసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్‌శాఖను చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే శాఖ అని పిలుస్తారని, కానీ ఈ వెలుగు అందరికీ సమానంగా చేరకపోతే, ఆ శాఖపై నమ్మకం తగ్గిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021%-%22లో ఆర్డీఎస్ఎస్ పేరుతో దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ.3,03,000 కోట్లు మంజూరు చేసిందన్నారు. అందులో మన ఆంధ్రప్రదేశ్ వాటా రూ.15,508 కోట్లన్నారు. రోజుకు 9 గంటల కరెంట్, గ్రామాలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం పథకం ఉద్దేశ్యం అని తెలిపారు. నెల్లూరు జిల్లాకే రూ.718 కోట్ల ప్రాజెక్టులు ఆమోదమై టెండర్లు కూడా పిలిచారని, అమలు విషయంలో మాత్రం లోపాలు కనబడుతున్నాయన్నారు. త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త స్తంభాలు, 55 ఎంఎం మందంతో ఐదు లైన్ల వైర్లు ఏర్పాటు చేయాల్సిన చోట, ఒకే గ్రామంలో కొన్ని బజార్లకు మాత్రమే కొత్త లైన్లు వేసి, మిగతా వీధుల్లో పాత స్తంభాలు, పాత వైర్లు అలాగే వదిలేశారన్నారు. ఫలితంగా ఒక గ్రామంలో కొందరికి త్రీ ఫేజ్, మరికొందరికి సింగిల్ ఫేజ్ కరెంట్ అందుతుందన్నారు. అందువలన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సమానంగా పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో కేంద్రం మంజూరు చేసిన వేల కోట్ల రూపాయలు వృథా

2

హౌసింగ్ శాఖలో భారీ కుంభకోణం: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :ఆప్షన్ -3 ఇళ్లలోనే 3 వేల కోట్లకు పైగా దోపిడీ అత్యంత నాసిరకంగా కట్టిన ఇళ్లలో నివాసం పేదలకు దినదిన గండమే అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దీనిపై సిట్ విచారణ జరిపించి దోపిడీదారుల నుంచి ప్రతి రూపాయి వసూలు చేయాలి కాంట్రాక్టర్ల గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే నిరుపేదలకు నాణ్యతతో కూడిన ఇళ్లు కట్టించాలి అని అన్నారు.హౌసింగ్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.3 వేల కోట్లకు పైగా కుంభకోణం జరిగింది. సొంతంగా ఇళ్లు కట్టుకోలేని గిరిజన బిడ్డలతో పాటు నిరుపేదలకు గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రూ.2.30 లక్షల చొప్పున మంజూరు చేసింది వైసీపీ ప్రభుత్వంలో ఆ మొత్తాన్ని జగన్ రెడ్డి రూ.1.80 లక్షలకు తగ్గించారు నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ జగనన్నకాలనీల పేరుతో దుర్మార్గాలకు పాల్పడ్డారు భూసేకరణ, లేఅవుట్ల అభివృద్ధితో పాటు ఇళ్ల నిర్మాణంలోనూ భారీ అవినీతి జరిగిందిబేస్మెంట్లు లేవు, నాణ్యత లేదు.స్టీలు కనిపించదు..ఒక ఇంటికి వాడాల్సిన సిమెంటును మూడు, నాలుగు ఇళ్లకు వినియోగించారు ఎలాంటి ఫౌండేషన్ లేకుండా నేలపైనే తూతూమంత్రగా బేస్మెంట్లు కట్టారుసిట్ తో సమగ్ర విచారణ జరిపించి అక్రమాలను నిగ్గు తేల్చాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి గతంలో ఈ దోపిడీ అంశాన్ని తీసుకెళ్లగానే నెల్లూరు జిల్లాకు సంబంధించి విజిలెన్స్ తో విచారణ చేయించారు ఒక్క నెల్లూరు జిల్లాలోనే రూ.100 కోట్ల అవినీతి జరిగినట్లు తేలింది. నాణ్యత విషయంలో కూడా విచారణ చేస్తే మరో రూ.100 కోట్ల అక్రమాలు బయటపడుతాయని విజిలెన్స్ అధికారులు వెల్లడించారు ఒక్క నెల్లూరు జిల్లాలో రూ.200 కోట్లు దుర్వినియోగమైతే ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఏ స్థాయిలో జరిగివుంటుందో అర్థం చేసుకోవచ్చు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్షన్ -3 హౌసింగ్ స్కామ్ పై సిట్ తో విచారణ జరిపించాలన్నారు.

మాలకొండలో భక్తుల అభిప్రాయాలకే పెద్దపీట: ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చేపట్టే ఏ అభివృద్ధి కార్యక్రమమైనా, మార్పులైనా భక్తుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్న తర్వాతే అమలు చేస్తామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వలేటివారిపాలెం మండలం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద శనివారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు మీడియా సమావేశ నిర్వహించారు. మాలకొండ దేవస్థానంలో ఇటీవల జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ సందర్శన అనంతరం కొన్ని మార్పులు సూచించిన నేపథ్యంలో, ఆలయ అభివృద్ధి ప్రణాళికలు మరియు వదంతులపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టతనిచ్చారు.

భక్తుల మనోభావాలకు ప్రాధాన్యత

ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతోందని, వారంలో పదివేల మందికి పైగా స్వామివారిని దర్శించుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం కొన్ని మార్పులు అవసరమని జాయింట్ కమిషనర్ సూచించారని, అయితే ఏ మార్పు అయినా క్షేత్రస్థాయిలో భక్తుల అభిప్రాయ సేకరణ తర్వాతే ఉంటుందని తాను ఈవో (కార్యనిర్వహణాధికారి) కి మరియు జేసీ కి స్పష్టంగా చెప్పినట్లు ఆయన వెల్లడించారు. గర్భగుడిలో టెంకాయలు కొట్టడం వల్ల కలిగే ఇబ్బందుల దృష్ట్యా, దానిని బయటకు మార్చాలనే సూచన వచ్చిందని, అయితే భక్తుల సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ, ఆలయానికి సమీపంలోనే ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

వంద రూపాయల టికెట్ రద్దు అవాస్తవం

వంద రూపాయల దర్శనం టికెట్‌ను రద్దు చేసి, ఆలయాన్ని కేవలం ధనికులకే పరిమితం చేస్తున్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. రూ. 100 టికెట్ యథాతథంగా కొనసాగుతుంది. గతంలో మాదిరిగానే గర్భగుడిలో పూజలు చేసి, శఠారి ఇస్తారు. ఈ విషయంలో ఎటువంటి మార్పు లేదు. కేవలం

2

జిఎస్టి 2.0ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి:జెసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టి 2.0ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వరకు జిఎస్టి. 2.0 పై కమర్షియల్ టాక్సెస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన పెంపొందించే విధంగా ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ ఫలాలను ప్రజలు, వ్యాపారవేత్తలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. జీఎస్టీ తగ్గుదల వలన కొన్ని నిత్యాసర వస్తువులు వైద్య సేవలో మందులు విలువలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ఈ తగ్గుదల వలన సేవింగ్స్ ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు పడ్డారు. సుమారుగా ఆంధ్రప్రదేశ్లో 8000 కోట్ల రూపాయలు మేరా లబ్ధి చేకూరాలని ఉందని ఆయన అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుతల వలన చాలా వస్తువులపై విలువలు తగ్గనున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీటీడీ ఉద్యోగులకు వేమిరెడ్డి దంపతులచే వస్త్రాల బహుకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా వేమిరెడ్డి దంపతులు టిటిడి సిబ్బందికి వస్త్రాల్త వితరరణ చేస్తున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి సేవలో పాల్గొంటున్న వేలమంది టిటిడి ఉద్యోగులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు వస్త్ర బహుకరణ చేశారు. శనివారం ఎంపీ వేమిరెడ్డి దంపతులు టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు చేతుల మీదుగా టీటీడీ సిబ్బంది, వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు, లడ్డూ పోటు వర్కర్స్, కల్యాణకట్టలో విధులు నిర్వహించే సిబ్బంది, అలాగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న ఇతర విభాగాల సిబ్బందికి వారు వస్త్రాలు అందించారు. తమ సేవలు గుర్తించి ఏటా వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయా విభాగాల ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాలుగా టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామివారికి సేవలు చేసే వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు వంటి వివిధ విభాగాల సిబ్బందికి వస్త్ర బహుకరణ చేపట్టామన్నారు. శ్రీవారి ఆలయంలో వివిధ సేవలు చేసే సిబ్బందిని గుర్తించి ఎంతో గొప్ప మనసుతో వస్త్ర బహుకరణ చేపట్టిన వేమిరెడ్డి దంపతులకు టీటీడీ ఛైర్మెన్ బిఆర్ నాయుడు అభినందనలు తెలియ జేశారు. బ్రహ్మోత్సవాలు అంటే పండుగ వాతావరణమని, ఇలాంటి వాతావరణంలో కొత్త బట్టలు పెట్టడం హర్షణీయమన్నారు. దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుం టుందని చెప్పారు. వేంకటేశ్వం స్వామివారి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉన్న వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి ఆశీసులు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బందికి వస్త్ర బహుకరణ నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లిడ్ క్యాప్ చైర్మన్‌ను కలిసిన మోషే

విశాలాంధ్ర-కందుకూరు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఉలవపాడు నుండి మిర్యాలగూడ వెళుండగా మార్గమధ్యంలో కరేడు ర్యాంప్ దగ్గరలో హ్యాపీ ఫ్రూటీ హోటల్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే . ఈ సందర్భంగా మాణిక్యరావుతో మోషే మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో (2019 - 2024) ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కేసులను సైతం లెక్కచేయకుండా పార్టీ పిలుపు మేరకు పనిచేసిన వారికి ప్రభుత్వపరమైన నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులలో కూడా ప్రాధాన్యత కల్పించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మోషేతో పాటు ఉలవపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్ , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్య నిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు చిరుతోటి గిరిబాబు , గొడపేరు మరియదాసు జడ భాస్కర్ రావు , పేముల నల్లయ్య , ఏసుపోగు యోహాను , ఎండ్లూరి రవి బాబు తదితరులు మాణిక్యరావును కలిసిన వారిలో ఉన్నారు.

స్త్రీతోనే శక్తివంతమైన కుటుంబం: డాక్టర్ సిద్ద శివప్ప

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: స్త్రీతోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యమని డాక్టర్ సిద్ద శివప్ప అన్నారు. శనివారం మండల కేంద్రం అయిన వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ దేనిష్,డాక్టర్ సిద్ద శివప్ప ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్(ఆరోగ్యవంతమైన స్త్రీ-శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ నాయకులు వలేటి మధు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా అప్తాలమిక్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం కంటి జబ్బులు గురించి తెలియజేశారు. డాక్టర్ శోభారాణి దంత వైద్యులు మాట్లాడుతూ కలుషితమైన ఆహార పదార్థాలు తినడం ద్వారా మహిళలు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని అన్నారు. డాక్టర్ దినేష్ పౌష్టికాహార ఆవశ్యకత గు రించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివరామయ్య , హెల్త్ సూపర్వైజర్స్, ఎం.ఎల్.హెచ్.పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు,ఆశ వాలంటరీస్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో నూతనంగా అడ్మిషన్ పొందిన ఫ్రెషర్స్ కోసం శనివారం ఘన ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ప్రధాన అతిథిగా కళాశాల కరస్పాండెంట్ డా. కంచర్ల విజయ శ్రీనివాస్ వేదికపై హాజరయ్యారు. కళాశాలపై నమ్మకంతో ఆదరించిన తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు డా. విజయ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఫ్రెషర్ విజయానికి కళాశాల ఫ్యాకల్టీ నైపుణ్యాలను వర్క్‌షాప్‌లు, ప్రత్యేక శిక్షణల ద్వారా ఎల్లప్పుడూ అప్‌గ్రేడ్ చేస్తుందని, విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని వసతులను వినియోగించి ఉన్నత స్థానాలను సాధించాలి అని ఆయన ఆకాంక్షించారు. వేడుకలో ఫ్రెషర్స్ ప్రదర్శించిన నృత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలు వేదికను ఉత్సాహభరితంగా మార్చాయి. గేమ్స్ మరియు స్పోర్ట్స్ పోటీలలో విజేతలకు డా. విజయ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అకాడమిక్ ఇన్చార్జ్ మీరవలి, డా.జి.ప్రసాద్, డాక్టర్ శైలేష్ కుమార్, డా.రామ్ ప్రసాద్, బాల బ్రహ్మచారి, ఆశాజ్యోతి, తదితర సైన్స్ అండ్ హ్యుమానిటీస్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

పేదలకు భోజన పాకెట్స్ పంపిణీ

విశాలాంధ్ర-కావలి: అధ్యక్షులు వై.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో.కావలి సమీపంలో, కాలేరి గుంట గిరిజన కాలనీలో. కావలి వాస్తవ్యులు అలహరి వెంకటేశ్వర్లు, రాధికాదేవి ప్రియ పుత్రిక, కుమారి డాక్టర్ శశిమేఘన జన్మదినం సందర్భముగా. భోజనపాకెట్స్, పంపిణీ చేయడం జరిగింది. పై కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శారద, ధీరజ్ తేజ,వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాషా, మీకోసం సేవా సంస్థ, రాయపాటి దిలీప్ కుమార్, టీవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ తోట వెంకటేశ్వర్లు, టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, జాగో షేక్. జమీర్,జి.హరినాథ్,, రాంప్రసాద్, కొండల్ రావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- విడవలూరు: శనివారం విడవలూరు మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఏ కుల శేషమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సభలో మల్లికార్జున మాట్లాడుతూ మా గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని అధికారులు పరిష్కరించాలని ఆయన కోరారు. అలాగే ఈ సభలో అన్ని ప్రభుత్వ అధికారులు పాల్గొని ఆయా శాఖల గురించి సభలో మాట్లాడారు. ఈ సమావేశంలో తాసిల్దార్ చంద్రశేఖర్ ఎంపీడీవో నగేష్ కుమారి వ్యవసాయ అధికారి లక్ష్మి సర్పంచులు తదితరులు వున్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి

టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 సంస్కరణల వలన కలిగే ప్రయోజనాలపై గత ఐదు రోజుల నుంచి నెల్లూరు నగర ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి శనివారం నవాబుపేట ప్రాంతంలో పర్యటించారు. స్థానిక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం నవాబు పేట ప్రాంతంలోని స్థానికులు మరియు వ్యాపారస్తులతో జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. దీనిద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఎంపీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. గత ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, మంత్రిగా నారాయణ ను గెలిపించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్ జీఎస్టీ 2.0 అని వెల్లడించారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిళ్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు పొదుపు అవుతుందని పేర్కొన్నారు. మొబైల్స్, టీవీలు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్ వంటి అన్ని వస్తువుల ధరలు తగ్గడంతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామణీ పెరుగుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పురోగమిస్తోందని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో నెల్లూరు జిల్లా అభివృద్ధిలో ముందుకెళుతుందన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేస్తూ వందలాది మందికి ట్రై సైకిల్స్ అందించారని, త్వరలోనే విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.కోటేశ్వరరావు ,.హరిబాబు , జాన్ డేవిడ్, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, ముదూరి కనకేశ్వర రావు,అంచల సారథి, కే.లక్ష్మి నారాయణ , వై.నీరజ్, .వసంత్, కుక్క ప్రభాకర్, చైతన్య, గూన్సీ తదితరులు పాల్గొన్నారు.

అన్న పూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన కలుగోళ శాంభవిఅమ్మవారు



విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణ గ్రామ దేవత శ్రీ కలుగోళ శాంభవి దేవి అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణాదేవి గా నందివాహన సేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవస్థాన ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీతీయబిండి కళ్యాణ్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల చేత చండీహోమ కార్యక్రమాలు విశేష పూజలు, అభిషేకం అలాగే 41మంది ముత్తైదువుల చేత దేవాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్నటువంటి అష్టాదశ శక్తి పీఠ దేవతలు, నవదుర్గా దేవతలు ,అష్టలక్ష్మి దేవతలు, సప్త మాతృకా దేవతలు, అందరికీ కూడా ముత్తైదువులు స్త్రీమూర్తుల చేత విశేషంకుమార్చన చేయడం జరిగింది. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఈ శనివారం ఆదాయం రూ12,49,537రూ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 12,49,537రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు.

ఆర్‌డిఎస్ స్కీంలో జరిగే లోపాలను సరి చేయండి

(మొదటి పేజి తరువాయి) అవుతాయన్నారు. ప్రజలకు సమానంగా నాణ్యమైన కరెంట్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని, అయితే కాంట్రాక్టర్లు, అధికారులు చేసిన నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో విభజన భావం రావడం మంచిది కాదన్నారు. ఈ సమస్యను తక్షణమే సరిచేయడం ప్రభుత్వ ధర్మమని, విద్యుత్ శాఖ అధికారులు ఒక సమగ్ర సమీక్ష జరిపి, ప్రతి గ్రామాన్ని ఒకే యూని ట్‌గా తీసుకొని పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ లో కోరారు.

మాలకొండలో భక్తుల అభిప్రాయాలకే పెద్దపీట: ఎమ్మెల్యే ఇంటూరి

(మొదటి పేజి తరువాయి) ప్రజలను, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారు అని ఆయన అన్నారు. త్వరలోనే ఆలయానికి నూతన పాలకమండలిని ఏర్పాటు చేయనున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే భక్తులు, విదేశాల నుంచి వచ్చే వారి కోసం రూ. 500 ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయాలనేది కేవలం ఒక సూచన మాత్రమేనని, దానిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. నూతన పాలకమండలి, అధికారులు, మరియు భక్తులతో చర్చించిన తర్వాతే వీవీఐపీ దర్శనాలపై ఒక స్పష్టమైన విధానం రూపొందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణానికి కన్సల్టెన్సీని నియమించడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా నూతనంగా వివాహం చేసుకునే వారి కొరకు కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్వామి భక్తులకు నాణ్యమైన భోజనం అందించేందుకు, విడిగా భక్తుల నుంచి వచ్చే బియ్యం కాకుండా, నాణ్యమైన ప్యాకెట్ రైస్‌ను ఉపయోగించి అన్నదానం చేస్తున్నామని, దీనిపై భక్తుల నుంచి మంచి స్పందన వస్తోందని అన్నారు. ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలను రూ. 3,200 నుంచి రూ. 6,400 కు పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నెల రోజుల్లో దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి, అర్చకుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆలయాలలో ధూపదీప నైవేద్యాల కొరకు అర్చకులకు రూ. 10,000 అందిస్తున్న ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ మాల్యాద్రి లక్ష్మీనర సింహస్వామి ఆశీస్సులతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఆలయ అధికారులు వేద పండితులు ఘన స్వాగతం పలికారు. తదుపరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు అనంతరం వేద పండితులు స్వామివారి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే కి అందజేశారు..ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో చంద్రశేఖర్ వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వెంకయ్య స్వామికి పంచామృతాలతో అభిషేకం

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద స్వామివారికి శనివారం సందర్భంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి నాయుడుపేట ఎగువ చావాలి గ్రామానికి చెందిన బడికాల వెంకటేష్, వెంకట కీర్తి ఉభయ దాతలుగా వ్యవహరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందరికీ అందజేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రెడ్ క్రాస్ వాలంటరీ అరిగేలా సాయిరాం

విశాలాంధ్ర -కలువాయి : రక్తదానం ప్రాణదానం తో సమానమని రెడ్ క్రాస్ వాలంటరీ సాయిరాం అన్నారు. వివరాలకు నెల్లూరు రెడ్‌క్రాస్‌కి సంబంధించిన వాలంటరీ సాయి రాం రక్తదానంపై వినూత రీతిలో కలువాయి మండలంలో ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ శనివారం విశాలాంధ్రకు కనపడ్డాడు. ఈ సందర్భంగా విశాలాంధ్రతో మాట్లాడుతూ రక్తదానం ఇవ్వడం ద్వారా ఆరోగ్యం బాగుం టుందని 18 నుండి 65 సంవత్సరాల వరకు రక్తదానం చేయవచ్చని. చాలామంది తల్లిదండ్రులు యువకులు రక్తం ఇస్తుంటే వద్దంటున్నారని రక్తదానంపై తల్లిదండ్రులు అపోహలని పోగొట్టుకొని యువతను ప్రోత్సహించాలని కోరారు. మే 8వ తేదీ రెడ్ క్రాస్ దినోత్సవం నుండి ఇప్పటివరకు ఆయన పలు మండలాల్లో సైకిల్ యాత్రపై 1600 కిలోమీటర్లు ప్రయాణించినట్లు, మరియు ఇప్పుడు మోటార్ బైక్ పై నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని ప్రతి గ్రామానికి వెళ్లి అవగాహన కల్పిస్తానని తెలిపారు.

చాముండేశ్వరి దేవి అమ్మవారికి అభిషేకాలు

విశాలాంధ్ర - పొదలకూరు: దసరా నవరాత్రులు శ్రీ రామలింగ చాముండేశ్వరీ దేవీ దేవాలయం దేవాంగ వీధిలో అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. అందులో భాగంగా 5వ రోజు చవితి శుక్ర వారం ఉదయం 9-30 గంటలకు, అమ్మ వారికి అభిషేకం, సహస్ర నామ పూజలు, నిర్వహించారు. ఉభయకర్తలుగా పముజుల. శ్యామలమ్మ, కుమారులు కోడళ్ళు శంకరయ్య, రామలింగేశ్వరి, సురేష్ -శైలజ, శ్రీనివాసులు, భాగ్యమ్మ, వ్యవహరించారు. రాత్రి 7-00 గంటలకు పముజుల. శ్రీనివాసులు, ఉమ దంపతులు నిర్వహణలో కుంకుమపూజ కార్యక్రమం, నిర్వహించారు. భజనలు, తలియ కార్యక్రమం, నక్షత్ర హారతి ప్రసాద వినియోగం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన గృహాలకు వసతులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పొదలకూరు: గిరిజన గృహాలకన్నా హౌసింగ్ అధికారులు కనీస వసతులు కల్పించాలి అని బిజెపి నేత మిడతలు రమేష్ అన్నారు. పొదలకూరు మండలం పులికల్లు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 గృహాలు వరకు గోడలు 14 గృహాలకు స్లాబులు వేసి పూర్తి చేయకుండా అధికారులు వదిలేశారు. గిరిజనులకు నివసించే వసతి లేక విదిలేని పరిస్థితిలో అసంపూర్ణ గృహాలలో రేకులను స్లాబ్ లాగా కొన్ని గృహాలకు వేసుకొని,తలుపులు లేకుండా బాత్రూం నీటి వసతి లేకుండా ఆ గృహాలలోనే కొన్ని గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి.మరో 40 గృహాలను ప్రారంభించాల్సి ఉంది.ఉండే వసతి లేక మౌలిక వసతులకు దూరంగా గిరిజనులు జీవనం చూస్తేనే బాధ కలుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ను వెంటనే ఆదేశించి ఆ గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలి.విజిలెన్స్ విచారణ పేరుతో కాలయాపన చేయకుండా పులికల్లు గిరిజన గృహాలకు బిల్లులు చెల్లించాలి.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అదనంగా ఇస్తున్న 75 వేల రూపాయలను ఈ గిరిజన గృహాలకు తక్షణం విడుదల చేయాలి.హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా గిరిజనుల హక్కులు తక్షణమే కాపాడాలని బిజెపి నేత రమేష్ డిమాండ్ చేశారు. కనీసం గిరిజనుల పట్ల కూడా నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తే నిరవధిక దీక్షకు సిద్ధమని రమేష్ తెలిపారు.

మహిళల ఆరోగ్య భద్రత కోసంస్వస్త నారీ - సశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారతదేశంలోని మహిళల ఆరోగ్య భద్రత కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టితో స్వస్త నారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని డిపియంఓ డాక్టర్ రమేష్ అన్నారు. శనివారం, వైయస్సార్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రధానంగా మహిళలు, పిల్లలు మరియు కిశోర బాలికలలో వచ్చే క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధులను త్వరితగతిన గుర్తించి తద్వారా నివారణ సాధ్యమని అన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించుటకు అనీమియా, క్షయ, సికిల్ సెల్ అనీమియా లాంటి వాటిని నివారించడం సాధ్యమని, గర్భిణీల ప్రసూతి పరీక్షలు మరియు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు కౌమారదశ బాలికలకు రుతుక్రమంలో వచ్చే సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా గుర్తించి అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా విరిగిన ప్రచారం కల్పించాలని, ప్రతి గర్భిణీ స్త్రీ, మాత శిశు సంరక్షణ కార్డులు విధిగా అందించే లక్ష్యంతో అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పని చేయాలని కోరారు. యు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పఠాన్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తిస్తామని అన్నారు.నెల్లూరు అర్బన్ సిడిపిఓ అరుణ మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రత్యేకంగా మహిళలకు పలురకాల వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితముగా అందిస్తున్నామని, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ పాల్గొన్నారు.

వాగులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని బద్దెవోలు కండలేరు వాగులో బద్దెవోలు గ్రామానికి చెందిన చల్లా చిన్న రమణయ్య 59 సంవత్సరాలు ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. పశువులను మేతకి పొలంలోనికి తోలుకొని వెళ్ళాడు. సాయంత్రం పశువుల మాత్రమే ఇంటికి వచ్చాయి. రమణయ్య రాలేదు. నీతో బంధువులు అంతా గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం వాగులో మృతదేహం బయటికి రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాకేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు పరిచి పోస్టుమార్టం నిమిత్తం గూడూరుకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల వ్యవసాయ అధికారి కార్యాలయము నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నెల్లూరు , వారిచే ఆత్మ ప్రదర్శన క్షేత్రము క్రింద వేరుశెనగ మరియు సజ్జ సస్యరక్షణ మరియు భూసార యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేస్తూ రైతులకు ఇన్పుట్స్ అందించడం జరిగినది. మరియు వేరుశనగ కు జిప్సం, బోర్డర్ క్రాప్ గా మొక్కజొన్న విత్తనాలు మరియు సజ్జకు డి ఏ పి, క్లోరోపైరిఫాస్ లను కుల్లూరు, తోపుగుంట అగ్రహారం రైతులకు ఆత్మ డెమో కింద అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చల్లా కళారాణి రైతులకు ఇన్పుట్స్ అందజేశారు.

మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసి ఎస్ఈ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రం శనివారం తిరుపతి కార్పొరేట్ ఆఫీస్ లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఎండీ కష్టపడి పనిచేసి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. అలాగే చీఫ్ జనరల్ మేనేజర్ పిఎంఎం జానకిరామ్ ని, డైరెక్టర్ ఫైనాన్స్ (ఎఫ్‌పిసి) రామ్ మోహన్ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ పాల్గొన్నారు.

అన్నదాతలకు సబ్సిడీపై డ్రోన్ పంపిణీ

విశాలాంధ్ర -రాపూరు : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగాఅన్నదాత లకు కూటమి ప్రభుత్వం పెరుగుతు న్న ఖర్చులను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా సాగుకు అవసర మైన యంత్ర పరికరాలను సబ్సిడీ పై అందిస్తోంది. ప్రస్తుతం డ్రోన్ల సర ఫరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పంట పొలాల్లో క్రిమి సంహార మందుల పిచికారీ,ఎరువులు, విత్తనాలు చల్లడం తదితర పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు డ్రోన్లను క్షేత్ర స్థాయికి తీసుకు వస్తు న్నారు. వీటిని 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు అందిస్తున్నారు. ఇందులో భాగంగా రాపూరు పట్ట ణానికి చెందిన సందీప్ కి పొదల కూరు వ్యవసాయ శాఖ ఏడి శివ నాయక్ పంపిణీ చేశారు..నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సౌజ న్యంతో ప్రభుత్వ సబ్సిడీపై ఈ డ్రోన్ ను రైతు సందీప్ కు వ్యవసాయ శాఖ అధికారులు అందజేశారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కూలీల కొరతను అధిగమించేందుకు ఈ డ్రోన్ విధానం ఉపయోగపడుతుంది. రూ.2లక్షలకే యంత్రం డ్రోన్? ధర రూ.9.80 లక్షలు కాగా, రైతు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం ప్రభుత్వం సబ్సిడీగా రూ.7.80 లక్షలు తిరిగి ఇస్తుంది. దీంతో రైతుకు రూ.2లక్ష లకే యం త్రం లభిస్తుంది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సోమ సుందర్,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులు బీ. ముని చందన,పరందామ,రఘురామయ్య, గోపి పాల్గొన్నారు.

కార్యకర్తలతో బుర్రా మధుసూదన యాదవ్ సమావేశం

విశాలాంధ్ర- కందుకూరు : శనివారం కందుకూరు వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయం లో కందుకూరు నియోజకవర్గం లోని నాయకులు ,కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ ఈ కార్యక్రమం లో తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి ,షేక్ రఫీ ,ముప్పవరపు కిషోర్, ఈదర రమేష్, బిల్లా రమణయ్య, చీమల రాజా, వల్లూరి కోటేశ్వరావు, కట్టా హనుమంతరావు, బద్దిపూడి జయరాం, పాలవల్లి అమర్నాథ్‌రెడ్డి, కాట్రగడ్డ వెంకట్రావు, కాపులూరి మధు, కానాగుల ప్రసాదు, దస్తగిరి భాష, తుళ్లూరి ఆదిలక్ష్మి, వసంత లక్ష్మి,ధరణి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి నారాయణ ఆర్థిక భరోసా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సంతపేట మార్కెట్ సంతపేట మార్కెట్ వ్యాపారులకు మంత్రి నారాయణ అండగా నిలిచారు.. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారిని అక్కున చేర్చుకున్నారు. ఆర్థిక భరోసా కల్పించారు. అసెంబ్లీ సమావేశాలలో ఆయన బిజీగా ఉన్నప్పటికీ టిడిపి నేతలు ఇచ్చిన సమాచారంతో క్లాత్ మార్కెట్ వ్యాపారులకు చేయూతనందించానున్నారు. సంతపేట మార్కెట్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.. సమాచారం అందుకున్న వెంటనే మంత్రి నారాయణ టిడిపి నేతలను అలర్ట్ చేశారు. వారు ఘటన స్థలానికి చేరుకుని స్థానిక టిడిపి నాయకులకు సాయంతో మంటలను అదుపుచేశారు. అయితే ఈ ప్రమాదంలో దాదాపు 8 షాపులు అగ్నికి ఆహుతిఅవ్వగా వారికి 50 వేలు లెక్కన ఆర్థిక సాయం ప్రకటించారు. అదే స్వల్పంగా దెబ్బతిన్న మరో 12 షాపులకు 25 వేల రూపాయల లెక్కన, పొగలతో బీటలు వచ్చిన మరో 30 షాపులకు పదివేల రూపాయలు లెక్కన మంత్రి నారాయణ ప్రకటించారు. యుద్ధ ప్రాతిపదికన కపిర శ్రీనివాసులు స్థానిక టిడిపి నాయకుల సాయంతో మరో లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందజేవశారు. వారికి ముందుగా బియ్యం బస్తాలు, దుస్తులను అందజేశారు..బాధితులుమంత్రి నారాయణకు స్థానిక టిడిపి నేతలకు ధన్యవాదాలు తెలిపారు.. విపత్కర పరిస్థితుల్లో తమను ఆదుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులను కలిసిన రెడ్ క్రాస్ పాలకమండలి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చామర్తి జనార్ధన్ రాజు, కోశాధికారి సురేష్ కుమార్ జైన్, రాష్ట్ర సభ్యులు దాకారపు రవి ప్రకాష్, జిల్లా సభ్యులు యాలమూరి రంగారావు, కలికి శ్రీహరి రెడ్డి, దాసరి రాజేంద్ర ప్రసాద్, గునుపాటి ప్రసాద్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా శాఖ సెక్రెటరీ పి. మస్తానయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ హిమాంషు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సూపరింటెండెంట్ ఒఫ్ పోలీసు డా.అజిత వెజండ్ల , డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ యన్. విజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని ఇవ్వడం జరిగింది.

పొదలకూరులో జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-పొదలకూరు: పొదలకూరులో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సోమిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా మేళాను తెలుగుదేశం పార్టీ నాయకులుప్రారంభించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు జాబ్ మేళాకు హాజరైన 254 మందికి పైగా యువత 14 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలు జరిపారు. 125 మందికి ఆఫర్ లెటర్ల విడుదల కొనసాగుతున్న ప్రాస్మెస్ ప్రక్రియ మరికొందరికి లభించనున్న అవకాశం ఉన్నాయి. సర్వేపల్లి నియోజకవర్గ యువత కోసం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకుల పిలుపు ఇచ్చారు. పొదలకూరు ప్రాంత ప్రజల తరఫున సోమిరెడ్డికి ధన్యవాదములు తెలియజేసిన టీఎసీఎస్ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు తదితరులు.

బాలకృష్ణ కనుసైగ చేస్తే వైసీపీవాళ్ళను తరిమి కొడతాం : కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నందమూరి బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వైసిపి నేతలను తరిమి తరిమి కొడతామని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. పైసాకు పనికిరాని నేతలందరూ.. బాలకృష్ణపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన దాంట్లో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి సైకో అనే సొంత పార్టీ నేతలే అంతర్గత సమావేశాలలో తిట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే సైకో అనే పదానికి జగన్ వల్ల గుర్తింపు వచ్చిందన్నారు.జగన్ సైకో అని ప్రపంచంలో ఉండే తెలుగోళ్ళందరికి తెలుసన్నారు. బాలకృష్ణ మీద విమర్శలు చేసే పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ గుడివాడ అమర్నాధుల బండారం అందరికీ తెలుసన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు పేర్ని నాని, కొడాలి నాని, వంశీ, గుడివాడ అమర్నాథ్ లు రహస్యంగా సమావేశమైన మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. జగన్ సైకోయిజం వల్ల రాజకీయ జీవితం నాశనం అయిందని మాట్లాడుకున్న మాట వాస్తవమ్ కదా అని కోటంరెడ్డి ప్రశ్నించారు. జగన్ కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని మీరు మాట్లాడుకోలేదా.? అని సూటిగా అడిగారు. బాలకృష్ణ డైరెక్ట్ ఎదురుపడితే పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీలు ప్యాంటు లోనే పోసుకుంటారని విమర్శించారు.అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడినవి అన్నీ నిజాలేనని, దానికి వైసీపీ నేతలు కుక్కల్లా మొరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి కళాకారులని అవమానపరిచారని కోటంరెడ్డి అన్నారు. బాలకృష్ణ అసెంబ్లీ లో ఏం మాట్లాడారో ఒకసారి గమనించండి రా గాడిదల్లారా అంటూ కోటంరెడ్డి మండిపడ్డారు. చిరంజీవి లాంటి పెద్ద హీరోలకు అపాయింట్మెంట్ ఇచ్చి.. ఇంటి బయటే కార్లు ఆపి.. నడిపించిన ఇగోయిస్టు, సైకో జగన్ అని కోటంరెడ్డి అన్నారు. కానిస్టేబుల్ ను చూసి భయపడి బెడ్ రూమ్ లోకి పరిగెత్తే కాకాణి కూడా బాలకృష్ణ ని తిడుతున్నాడని విమర్శించారు. పోలీసులకు బయపడి.. అజ్ఞతంలోకి వెళ్లిన పిరికోడు కాకాణి అంటూ ధ్వజమెత్తారు. చిరంజీవి, పవన్ కుటుంబం అంటే బాలకృష్ణకి ఎంతో అభిమానం అని ఆయన చెప్పుకొచ్చారు. కూటమిలో చీలికలు తీసుకురావాలని వైసీపీ పేటియం బ్యాచ్ కుట్రలు చేస్తుందని.. అది జరిగే పని కాదన్నారు. పేర్ని నాని, కొడాలి నానిలు యదవులని.. బాలకృష్ణ కనుసైగ చేస్తే వాళ్ళ ఇల్లు, వాళ్ళు భూమి మీద కూడా మిగలరని కోటంరెడ్డి హెచ్చరించారు. బాలకృష్ణ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉండాలని.. లేకపోతే ఒక్కొక్కడికి ఒళ్ళు హూనం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.లోకేష్ బాబు తో పెట్టుకుని వల్లభనేని వంశీ గతి ఏమైందో చూశారని.. బాలకృష్ణతో పెట్టుకుంటే మీ బతుకులు అంతకంటే దయనీయంగా మారుతాయని కోటంరెడ్డి అన్నారు. బాలకృష్ణ జోలికి రావద్దని..ఆయన, అభిమానులు ఆగ్రహం చూస్తే తట్టుకోలేరని కోటంరెడ్డి అన్నారు.

లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో పోలేరమ్మ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండరాంపురం దేవాంగులు వీధిలో వెలిసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఈరోజు లలితర త్రిపుర సుందరిగా అమ్మవారు భక్తులందరికీ దర్శనమిచ్చింది పోలేరమ్మ అమ్మవారికి ఉదయం పంచామృతాలతో పసుపు కుంకుమలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది.సామూహిక కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలన్నిటికీ ఉభయ దాతలుగా నాసిన శివయ్య గౌడ్ భాగ్యలక్ష్మి వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.

సబ్ జైలును సందర్శించిన జిల్లా సబ్ జైళ్ళ అధికారి

విశాలాంధ్ర-కావలి: జిల్లా సబ్ జైళ్ళ అధికారి రత్నరాజు ను కలిసిన మాలకొండ రెడ్డి. కావలి సబ్ జైలును సందర్శించిన జిల్లా సబ్ జైళ్ళ అధికారి రత్నరాజును జిల్లా సెంట్రల్ జైళ్ళ సోషల్ ఇంకుబేషన్ కమిటీ సభ్యులు మరియు లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి కలసి అభినందనలతో సత్కరించినారు నూతనముగా జిల్లా సబ్ జైల్లో అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రత్నరాజు సమర్థవంతమైన అధికారిగా మంచి పేరు తెచ్చుకొని నెల్లూరు జిల్లాకు బదిలీపై వచ్చిన రత్నరాజును మర్యాదపూర్వకంగా కావలిలో కలిసి అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో కావలి సబ్ జైలు అధికారి చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గాదేవి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు జనార్దన కాలనీ నందు గల శ్రీ దుర్గా మాత ఆలయంలో ఆరవ రోజు శనివారం భక్తులకు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గామాత దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కొవూరు మాధవరావు స్వామి అమ్మవారిని కన్నుల పండుగ అలంకరించి, అమ్మవారికి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు. అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పొగాకు బోర్డు అనుమతి మేరకే సాగు చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు : పొగాకు వేలం కేంద్రం బోర్డు లో పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటల పై రైతులకు అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయం గా వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు పండించే బ్రెజిల్, చైనా, జింబాబ్వే, మలవియ, టాంజా నియా మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు.ఈ సంవత్సరం మన దేశంలో పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్లను , పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌ని దృష్టిలో ఉంచుకొని పొగాకు సాగుచేసు కోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో వేలం నిర్వహణాధికారి యం.కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ ను గమనించుకుంటూ రైతులకు ఇచ్చిన రిజిస్టర్డ్ ఏరియా లోనే మంచి నాణ్యతగా గల పొగాకును పండించుకోవాలని లెక్కకు మించి పండించి నష్టపోవొద్దు అని సూచించారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు సిబ్బంది రైతు నాయకులు , రైతులు పాల్గొన్నారు.

గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను
మండలిలో ప్రశ్నించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : శాసనమండలిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి వారితో చర్చలు జరపాలనిడిమాండ్ చేసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. శాసనమండలిలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ వార్డు సచివా లయ ఉద్యోగుల పరిస్థితి చాల దారుణంగా తయారైందని అన్నారు. వాలంటీర్లను తొలగించి ఆ పనులు అన్నిం టిని సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారని.. దీంతో సచివాల య ఉద్యోగులకు పనిభారం ఎక్కువైందన్నారు. రోజుకో సర్వే పేరుతో సచివాలయ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెడుతు దన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచితక్షణమే. సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వారితో చర్చలు జరపాలని కోరారు